17
# సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
ఆదివారం | 03 డిసెంబర్ 2023 | పేజీలు 8

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయం నిత్య అన్నదానం పరిశీలన


శివయ్య అన్నదానంను పరిశీలిస్తున్న దేవస్థానం చైర్మన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిత్యాన్నదానంను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి అధ్యక్షులు తారక అంజూరు శ్రీనివాసులు పరిశీలించారు. నిత్య అన్నదాన మండపానికి వెళ్లి అన్న ప్రసాదాలను తనిఖీలు నిర్వహించారు. భక్తులను నాణ్యత ప్రమాణాలపై అడిగి తెలుసుకున్నారు. నిత్య అన్నదానంలో వినియోగిస్తున్న సరుకులు, కూరగాయలను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బందికి తగు సూచనలు చేశారు. అన్న ప్రసాదాల్లో నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం తగ్గ రాదని, రుచికరమైన అన్న ప్రసాదం భక్తులకు పెట్టాలని సూచించారు. అన్నప్రసాదాలు వడ్డన లో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రతి భక్తుడు తృప్తికరంగా భోజనం చేసే విధంగా చేయాలని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని దానాలలోకి అన్నదానం చాలా గొప్పది మిగతా 2 లో

## జిల్లాను ముసిరేసిన
# తుఫాన్

ఆందోళన చెందుతున్న రైతన్నలు..

మత్స్యకారులెవరూ సముద్రంలో చేపల వేటకు వెళ్ళరాదు..

సోమవారం పాఠశాలలకు కళాశాలలకు సెలవు

ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు

సచివాలయ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి..

50 నుండి 75 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం...

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి...జిల్లా కలెక్టర్



**తిరుపతి మేజర్ న్యూస్ బ్యూరో :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం శనివారం సాయంత్రానికి వాయుగుండంగా బలపడి తుఫానుగా మారింది. మూడు రోజులపాటు ఈదురు కాలులతో కూడిన భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్లరాదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరో పక్క వాతావరణ హెచ్చరికలతో జిల్లాలోని రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చెన్నై- నెల్లూరు మధ్య తుఫాను తీరం దాటి అవకాశం ఉందన్న పటమట దిశగా మారితే ప్రభావం తిరుపతి జిల్లా పై అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ అధికారులు సిబ్బంది సెలవుల్లో ఉంటే వెంటనే విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఆది, సోమ, మంగళవారం రోజులలో తుఫాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంది. జిల్లాలోని ప్రాజెక్టులు చెరువులు ఆనకట్టల వద్ద నీటిపారుదల శాఖ మిగతా 2 లో



# చంద్రగిరి కోటపై... జెండా పాతేది ఎవరు..?

- పోటా పోటీ ప్రచారాలు-కుటుంబ సభ్యులంతా ప్రచారం
- దొంగ ఓటర్ల పై ప్రత్యేక దృష్టి చారిస్తున్న టిడిపి
- అభివృద్ధి చేశామని ప్రచారం చేస్తున్న వైకాపా



అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ఇంకా నాలుగు నెలలు ఉండగానే తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్సిపి అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు సాగిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులందరూ నియోజకవర్గంలోని మండలాలకు వెళ్లి ఆయా పార్టీల కేడర్‌తో ప్రచారంలో ముందుకు దూసుకెళ్తు న్నారు.

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రస్తుత పాలకపక్ష శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యే పదవి అనుభవించి ఈ పర్యాయం తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని రంగంలోకి దించారు. గత సాధారణ ఎన్నికల్లో ఓటమిపాలైన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నాని ప్రస్తుతం బరిలో ఉంటున్నారు. తన పదవీకాలంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని ఇదే తరహాలో తన తనయుడు యువ నాయకుడు విద్యావంతుడు మోహిత్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారని ఈ ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని దీవించాలని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే కాకుండా అన్ని పర్వదినాలలో తన వంతు సేవ చేస్తున్నాని మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు తన వ్యాపారంలో వచ్చే లాభాన్ని అత్యధిక శాతం నియోజకవర్గ ప్రజలకే వినియోగిస్తున్నానని తాను ఎల్లప్పుడూ తమ కుటుంబ సభ్యుడిగానే తన కుమారుడు సేవలందిస్తారని గ్రామాలలో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలుకు ఏ కష్టం వచ్చినా వెంటనే వారి దరిచేరి అన్ని విధాల ఆదుకుంటున్నామని కరోనా కష్టకాలంలో ప్రజలకు తాను అందించిన సేవలను ఇప్పటికీ వారికి గుర్తుండేలా చేశానని చెవిరెడ్డి ప్రచారం కొనసాగిస్తున్నారు. శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో సహా సతీమణి లక్ష్మి, తనయుడు ప్రస్తుత అభ్యర్థి మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డిలు నియోజకవర్గంలో పర్యటిస్తూ గ్రామాలలో తమ పార్టీ మద్దతుదారుల ఇళ్లలో ఏ శుభ అశుభ కార్యాలు జరిగినా హాజరై మీకు మేమున్నాం అధైర్య పడవద్దండి వారిక ధైర్యం చెబుతూ ఓటర్ల మన్ననలు పొందుతున్నారు. ఈ పర్యాయం తన కుమారుడు మోహిత్ రెడ్డిని ఎలాగైనా గెలిపించి అసెంబ్లీకి పంపించాలన్న ఏకైక ధ్యేయంతో చెవిరెడ్డి అకుంఠ మిగతా 2 లో

## నిష్పక్షపాతంగా
# ఓటర్లు జాబితా
## తయారు చేయండి...!

-
రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడండి
- దొంగ, బోగస్ ఓట్లను ఏరి వేయండి
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని"
- మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నిష్పక్షపాతంగా ఓటర్లు జాబితా సిద్ధం చేయాలని బిఎల్వోలను తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కోరారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం రెండు రోజుల ప్రత్యేక శిబిరాలు ప్రారభించింది. ఇందులో భాగంగా శనివారం పలు పంచాయితీలలో పర్యటించిన పులివర్తి నాని ఓటర్లు జాబితా పై బిఎల్వోలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో రెండు రోజుల పాటు ఓటర్లు జాబితా వెరిఫికేషన్ జరుగుతుందని చెప్పారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ బూత్ స్థాయి అధికారులు ముసాయిదా ఓటర్ల జాబితాలతో అందుబాటులో ఉంటారని చెప్పారు. వారితో పాటు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఎ) కూడా అక్కడే ఉంటారన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఒక్కరూ నేరుగా అక్కడికి వెళ్లి ఓటర్ల జాబి తాలు పరిశీలించుకొని క్లెయిమ్లు, అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని తెలిపారు . ఓటర్ల జాబితాలో మీవి, మిగతా 2 లో

## ప్రభుత్వ పథకాల అమలుతోనే
# ప్రజల అభివృద్ధి

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ఆర్.కె రోజా

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతోనే ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం సాధ్యమవుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ పిల్లారిపట్టు సచివాలయం పరిధిలోని 5 వ వార్డు తాయిమాంబాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం మంత్రి నిర్వహించారు. మంత్రి రోజా కురిసే వర్షంలో అవ్వ తాతలు అక్క చెల్లెలు ఆప్యాయంగా పలకరిస్తూ వార్డులలో గడపగడపకు మిగతా 2 లో

మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలను అభివృద్ధి చేయడం కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని చెప్పారు.



## చంద్రగిరి కోటపై...
# జెండా పాతేది ఎవరు..?

దీక్షతో కృషి చేస్తున్నారు. ఈ పోటీల దెబ్బతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జరిగే వారపు సంతల్లో రైతులకు వినియోగదారులకు రెండు పార్టీల అభ్యర్థులు భోజన సౌకర్యం కల్పిస్తూ వారి ఆకలి దప్పిక తీరుస్తున్నారు. ప్రస్తుత పాలక పక్ష శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా అవకాశం ఇచ్చారని గత ఎన్నికల్లో తాను ఓటమిపాలయ్యానని ఈ పర్యాయం తనను ఎలాగైనా గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నాని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. పులివర్తి నాని, సతీమణి సుధా రెడ్డి తనయుడు పులివర్తి వినీల్ తెదేపా కేడర్ తో కలిసి నియోజకవర్గం లో విస్తృతంగా ప్రచారాలు సాగిస్తున్నారు. గ్రామాలలో తమ పార్టీ మద్దతుదారులైన ఇళ్లలో ఎలాంటి శుభ అశుభ కార్యక్రమాలు జరిగినా హాజరై వారి మన్ననలు పొందుతూ మీకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని వారికి మనోధర్యం కల్పిస్తున్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాండ్ స్యాండ్ ప్రభుత్వ భూములో అక్రమార్జనకు పాల్పడి ఓటర్లకు తాయిలాలు ఇస్తూ ప్రలోభ పెడుతున్నారని తనకు అంత స్తోమత లేదని తాను గెలిస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని పులివర్తి నాని ప్రచారం కొనసాగిస్తున్నారు. చెవిరెడ్డి న్యాయబద్ధంగా ఎన్నికల బరిలోకి దిగకుండా ఓటర్ల జాబితాను తారుమారు చేసి గెలవాలనుకుంటున్నారని ఓటర్లకు విశదీకసరిస్తున్నారు. చెవిరెడ్డి తన10 సంవత్సరాల పదవి కాలంలో నియోజకవర్గంలో ఎలాంటి అబివృద్ధి పనులు చేయకుండా తాయిలాలు తో ప్రజలను మభ్యపెట్టి ఓట్లుదండుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి నిజానిజాలు తెలసుకోవాలంటున్నారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులైన ఓటర్లను ఫారం 7 ద్వారా భారీ ఎత్తున తొలగించడం వారికి అనుకూలమైన ఓటర్లను ఫారం 6 ద్వారా అధికసంఖ్యలో చేర్పించటం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు ఉద్యమించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిపై నిరంతరం నిఘా ఉంచినట్లు ప్రచారం చేస్తున్నారు. నారా లోకేష్ యువగలం పాదయాత్రలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సీఎం అవుతారని చంద్రగిరిలో పులివర్తి నానిని గెలిపించుకుని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుచుకోవాలని తెలపడాన్ని ఓటర్లకు తెలుపుతూ తమకు అనుకూలంగా మలచు కుంటున్నారు. తమ పార్టీకి జనసేన తోడు కావడంతో బలం పుంజుకొని ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేయటమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నామని నాని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఇరు పార్టీల అభ్యర్థులు తమ శాయ శక్తులా ప్రచారంలో దూసుకెళ్తున్నారు. రెండు పార్టీల సభలకూ భారీ ఎత్తున ప్రజలు హాజరవుతున్నారు. గెలుపు అవకాశాలపై ఎవరి ధీమా వారికి ఉన్నప్పటికీ ఇద్దరికీ సమాన గెలుపు అవకాశాలు ఉండటంతో ఈ ద్విముఖ పోటీలో ఎవరు గెలుస్తారు అన్నది ఓటరు దేవుళ్లే నిర్ణయించాల్సి ఉంది.

## నిష్పక్షపాతంగా
# ఓటర్ల జాబితా
## తయారు చేయండి...!

మీ కుటుంబ సభ్యుల పేర్లున్నాయో లేదో చూసు కోవచ్చన్నారు. లేకపోతే ఎందుకు తొలగించారో అడగవచ్చని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా తొలగిస్తే అక్కడే అవసరమైన పత్రాలు సమర్పించి మళ్లీ ఓటు హక్కు పునరుద్ధరించుకోవచ్చని సూచించారు. మీ ఇంటి నంబరు, చిరునామాతో మీకు సంబంధం లేని వ్యక్తుల పేర్లు ఓటర్లుగా నమోదై ఉంటే ఆ వివరాల్ని బిఎల్వో దృష్టికి తీసుకొచ్చి తొలగించమని చెప్పొచ్చన్నారు. మీ ఇంట్లోని కొందరి ఓట్లు ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోనూ.. మరికొందరివి మరో కేంద్రం పరిధిలో ఉంటే వాటిని ఒకే చోటకు చేర్చాలంటూ దరఖాస్తులు చేయవచ్చని తెలిపారు. కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నా సరే జాబితాలో మీ పేరు చేర్చకపోతే ఆ విషయం ప్రశ్నించి... ఓటు పొందే అవకాశం ఉంటుందన్నారు. మీ గ్రామ ఓటర్ల జాబితాలో మృతుల పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన వారి పేర్లూ అలాగే కొనసాగిస్తుంటే వాటిపై అభ్యంతరం తెలపవచ్చని పేర్కొన్నారు. ఒకే వ్యక్తి పేరిట ఒకటికి మించి ఓట్లు ఉంటే ఆ వివరాలు బిఎల్వోల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఇలా ఒకటేమిటి ఓటర్ల జాబితాకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా... అక్రమాలు, అవకతవకలు, లోపాలు గుర్తించినా గు వాటిపై తగిన దరఖాస్తులు ఇవ్వాలచ్చి సరి చేసుకోవాలని సూచించారు.

## మొదటి పేజీ తరువాయి

**రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడండి...**

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పార్టీల ప్రలోభాలకు తలొగ్గకుండా కాపాడాల్సిన ప్రాధమిక భాధ్యత బిఎల్వోల పై ఉంటుందని పులివర్తి నాని అన్నారు. ఓటర్లు జాబితాలో ఏ సమస్య ఉన్నా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ పరిష్కారించాల్సిన బాధ్యత బిఎల్వోల దే నని స్పష్టం చేశారు.

**దొంగ, బోగస్ ఓట్లను ఏరి వేయండి..**

ఆయా పంచాయితీల్లో గుర్తించిన దొంగ, బోగస్ ఓట్లు ఏరివేయాల్సిన బాధ్యత బిఎల్వోల దేనని పులివర్తి నాని అన్నారు. మృతులు, డబుల్ ఎంట్రీలు, షిఫ్టింగ్ ఓట్లు గుర్తించి వాటిని జాబితా నుంచి తొలగించాలని పులివర్తి కోరారు. అలా చేయని పక్షంలో కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా తీసుకునే చర్యలకు బిఎల్వోలు ఇతర అధికారులు బాధ్యులవుతారని పులివర్తి నాని అన్నారు. అధికార పార్టీ నాయకులు శాశ్వతం కాదని వారి అవకాశ రాజకీయాలకు ఉద్యోగులు బలి కావద్దని పులివర్తి నాని హితవు పలికారు.

**పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పులివర్తి సుధా రెడ్డి**

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో నమోదైన దొంగ ఓట్ల పై గత కొన్ని నెలలుగా పులివర్తి సుధా రెడ్డి పోరాడుతున్న విషయం అందరికీ తెలిసినదే... దొంగ ఓట్లపై స్పందించిన కేంద్ర ఎన్నికల అధికారులు శని ఆదివారం ఓటర్ వెరిఫికేషన్, డెత్ ఓట్లు, కొత్త ఓట్లు, అడ్రస్ చేంజ్ లపై బిఎల్వోలతో డ్రైవ్ నిర్వహించారు. బి ఎల్ ఓ లతో రాజకీయ విలువలతో పాటు చంద్రగిరి నియోజకవర్గ ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా అధికారులు పనిచేయాలని బిఎల్ఓ లకు సూచించారు.

## జిల్లాను ముసిరేసిన
# తుఫాన్

అధికారులు, పంచాయతీ సిబ్బంది 24 గంటలు పర్యవేక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఆర్డీవోలు డిఎస్పీలు పరిధిలో ఎలాంటి మానవ పశుసంపద నష్టం జరగకుండా ప్రణాళికలు హెచ్చరికలు జారీ చేయాలని డివిజన్ మండల స్థాయి కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు కావాలని ఇప్పటికే తెలిపామని సూచించారు ప్రభావిత ప్రాంతాలు ఈ రోజే పర్యటించి అవసరం ఉన్న చోట చెప్పటాల్సిన పునరాశి కేంద్రాలు లోతట్టు ప్రాంతాల వారిని గుర్తించి అప్రమత్తం చేయాలని సూచించారు అన్ని వసతులు ఉండేలా చూడాలని ఆదేశించారు. పెట్రోల్ బంకుల్లో డీజిల్ పెట్రోల్ అత్యవసర పరిస్థితుల్లో స్టాక్ ఉండేలా చూడాలని గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు గ్రామాల్లో పట్టణాల్లో డిపిఓ మున్సిపల్ శాఖలు మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే దృష్టి సారించాలన్నారు నేటిపారుదల శాఖ తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచే నిరంతరం నింపేయాల తాగునీటి అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రహదారులకు సంబంధించి పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి ఇరిగేషన్ శాఖలు ఇప్పటికే జిల్లాలో వర్షాలు పడుతున్నాయి కావున చెరువులు వాగులు వంకలు వద్ద సిబ్బంది నియమించాలని సూచించారు.

**పునరవస కేంద్రాలు ఏర్పాటు..**

తుఫాను ప్రభావం ఉమ్మడి జిల్లాలో మూడు రోజులు ఉండే అవకాశం ఉన్నందున అన్ని రెవిన్యూ డివిజన్ కేంద్రాలతో పాటు మండల కేంద్రాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. అలాగే పునరావస కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఇబ్బందులు ఏవైనా తలెత్తితే వెంటనే పునరుద్ధరణ జరగాలని ఆదేశించారు.

**మత్స్యకారులెవరు చేపల వేటకు వెళ్ళరాదు...**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మరి తుఫాను ప్రభావం ఏర్పడటంతో ఈ మూడు రోజులపాటు చేపల వేటకు ఎవరు వెళ్లరాదని మత్స్యకారులకు సూచించారు. తిరుపతి జిల్లాలో ఎక్కువగా సముద్ర పరివాహక ప్రాంతం ఉండటంతో ఇప్పటికే చేపల వేటకు వెళ్లిన వారిని వెంటనే తిరిగి రమ్మని సూచించారు.

పాఠశాలలు, కళాశాలలకు సోమవారం సెలవు..

50 నుంచి 75 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు తో కూడిన వర్షం పడే అవకాశం ఉన్నందున ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు అన్ని సెలవులు ప్రకటించాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**స్పందన రద్దు..**

చిత్తూరు తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని తుఫాను కారణంగా రద్దు చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

తిరుపతి జిల్లాకు తుఫాను ముప్పు పొంచి ఉండటంతో జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు. ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అధికారులు అందరూ అప్రమత్తంగానే ఉన్నారని ప్రజలందరూ అవగాహన కలిగి జాగ్రత్తలు తీసుకోవాల్సిందని ముఖ్యంగా నాలుగైదు తేదీలలో పిల్లలు గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు తల్లులు వృద్ధులు బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయం
# నిత్య అన్నదానం పరిశీలన

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి భక్తులు విరివిగా విరాళాలు అందించాలని, తమ జన్మదినాలు ఇతర తమ కుటుంబాల్లో జరిగే సంతోషకరమైన రోజులలో నిత్య అన్నదానంకు విరాళంగా ఇచ్చి భగవంతుని సేవలో అన్నదానంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రోజు 5 నుంచి 7 వేల మందికి భోజనం, రాత్రిపూట 2500 మందికి అన్నప్రసాదాలు వితరణ చేయడం జరుగుతుందని, మరింత నాణ్యమైన అన్నప్రసాదాలు భక్తులకు అందజేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అన్నదాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుతోనే
# ప్రజల అభివృద్ధి

మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలను అభివృద్ధి చేయడం కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా పిల్లారిపట్టు సచివాలయం పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి స్థానికులను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని తెలియ చేశారు. ప్రజా సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకొని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. గ్రామ ప్రజలు వర్షం అని కూడా లెక్కచేయకుండా మంత్రిని ఘన స్వాగతంతో స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, సచివాలయం కన్వీనర్, స్టేట్ డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## భూ పంపిణీతో పేదలకు
# శాశ్వతం ప్రయోజనం

**- నిరుపేదలకు అభివృద్ధి సంక్షేమం అందించటమే జగనన్న లక్ష్యం**

**- ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ**

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** భూ పంపిణీతో పేదలకు శాశ్వతం ప్రయోజనం కలుగుతుందని నిరుపేదలకు అభివృద్ధి సంక్షేమం అందించటమే జగనన్న లక్ష్యంగా పనిచేస్తున్నారని పలమనేరు ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ తెలిపారు. శనివారం మండలంలోని రాయల్ మహల్‌లో భూములు లేని నిరుపేదలకు పలమనేరు నియోజకవర్గ పరిధిలో సుమారు 356 మంది అర్హులకు భూపంపిణీ పట్టాలు అందజేసే కార్య క్రమం రెవిన్యూ డివిజనల్ అధికారి మనోజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద, బడుగు,బలహీన వర్గాల భూములపై సకల హక్కులు కల్పిస్తున్న సీఎం జగన్ ని మరొకసారి గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పేదలు భూములను అమ్ముకోవద్దు... పట్టాల పేరుతో లంచాలు, మామూళ్లు తీసుకునే వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ చైర్మన్ రెడ్డెమ్మ క్రిష్ణమూర్తి,రాష్ట్ర వైఎస్ఆర్సీపీ కార్యదర్శి మరియు రాజంపేట పరిశీలకులు క్రిష్ణమూర్తి, జిల్లా ఎంపీపీ ల సంఘం అధ్యక్షుడు రెడ్డెప్ప, యువ నాయకులు రాజు, శైలేష్ చక్రవర్తి 5 మండలాల తహసీల్దార్ లు,నియోజకవర్గ ఎంపీపీ లు జెడ్పీటీసీ లు ఎంపీటీసీ లు సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## కర్ణాటక మద్యం స్వాధీనం : ఇద్దరు అరెస్ట్



**కుప్పం, మేజర్‌న్యూస్:**
కర్ణాటక మద్యంను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 288 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కుప్పం సెబ్ సీఐ కిషోర్ కుమార్ తెలిపారు. గుడిపల్లి మండలం సంగంపల్లి క్రాస్ వద్ద ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తున్న కుప్పం మండలం పొరుకుంట్లపల్లికి చెందిన రాజేంద్రన్, శివరాజులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ

**- ఇద్దరికి తీవ్ర గాయాలు**



**గుడిపాల, మేజర్‌న్యూస్:**
గుడిపాల మండల కేంద్రం బస్టాప్ వద్ద ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఏ ఎస్ ఐ చలపతి కథనాల మేరకు మోగరాలపల్లి గ్రామానికి చెందిన ఈసాక్ సుమారు 65 సంవత్సరాలు , పెయనపల్లి గ్రామానికి చెందిన కరుణ సుమారు 35, సంవత్సరాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయాలయి 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఏఎస్ఐ తెలిపారు .ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చలపతి తెలిపారు.

## జితేంద్ర కుమార్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి : నారాయణ గౌడ్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో డిగ్రీ బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జితేందర్ కుమార్ మృతి చెందడం బాధాకరమని, దీనిపై విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ఏపీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా హాలహర్వి మండలం సిరుగాపురం గ్రామానికి చెందిన జితేంద్ర కుమార్ ఎస్వీ ఆర్ట్స్ కళాశాల నందు బి.కామ్ (సిఎ) చదువుతున్నాడున్నారు.

హాస్టల్లో జరుగుతున్న అవకతవకలు పై ప్రశ్నించినందుకు అతనిపై విజిలెన్స్ అధికారులు ఆడికి పాల్పడ్డారని, దాడితో విద్యార్థి జితేంద్ర కుమార్ మానసికంగా క్రుంగి పట్టాలపై ఆత్మహత్యకు చేసుకున్నారన్నారు. విద్యార్థి మరణానికి కారణమైన విజిలెన్స్ అధికారులు, ప్రిన్సిపాల్ నారయణమ్మను తక్షణమే అరెస్ట్ చేసి విధుల నుండి తొలగించి మృతిపై విచారణ జరిపించాలని జితేంద్రకుమార్‌కు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 20 లక్షల టిటిడి ఎక్స్ గ్రేషియో ప్రకటించాలని కోరారు.

# స్విమ్స్‌లో కార్మికులను వేధించకండి : సిఐటియు

**- వేధింపులు ఇకపై ఉండవు: మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
స్విమ్స్ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికులను వేధింపులకు గురి చేయవద్దని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి టిటిడి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. స్విమ్స్ కాంట్రాక్టు కార్మికులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం సిఐటియు ఆధ్వర్యంలో మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రామ్, జనరల్ మేనేజర్ బాబు, నర్సింగ్ సూపర్డెంట్ ప్రభావతిలతో కార్మికుల సమస్యలపై చర్చించారు. కార్మికులను ఇష్టం వచ్చిన రీతిలో తొలగిస్తున్నారని, చిన్న, చిన్న కారణాలతో ఇబ్బందులు పెడుతున్నారని, సెలవులు ఇవ్వకుండా వేధిస్తున్నారని లక్ష్మీ శ్రీనివాసా కార్పొరేషన్ లో చేరిన తర్వాత తమను మరిన్ని ఇబ్బందులకు చేస్తున్నారని, తమకు జరుగుతున్న ఆన్యాయంపై కార్మికులు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యానికి



వివరించారు. కార్పొరేషన్ కార్మికులను ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పని వేళలు నిర్దేశించడంలో స్పష్టత లేదని తెలిపారు. సెలవుల కేటాయింపులు సూపర్వైజర్ లకు సంబంధం లేకుండా అధికార యంత్రాంగమే ఓ విధానాన్ని నిర్ణయించాలని కోరారు. దానికి స్విమ్స్ యాజమాన్యం అంగీకరించింది. సెలవులు ఇచ్చే విషయంలో కార్పొరేషన్ నిబంధనలకు అనుగుణంగా, సూపర్వైజర్లకు సంబంధం లేకుండా తామే ఓ విధానాన్ని నిర్ణయిస్తామని అంగీకరించారు. వేతనాలు పెంపుదలకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయని, కొన్ని విధాన నిర్ణయాలు తర్వాతే వేతనాల పెంపుదలను ప్రకటిస్తామని తెలిపారు. డాక్టర్లు, నర్సులకు లాగే వర్కర్లకు పని విధానాన్ని, పని గంటలను నిర్ణయిస్తామని, రాత్రి డ్యూటీలలో మూడు గంటల విశ్రాంతికి అనుమతిస్తున్నట్టు ప్రకటించారు. తొలగించిన కార్మికులందరినీ పనిలోకి తీసుకుంటామని తెలిపారు.

**ఇకపై వేధింపులు ఉండవు :** గతంలో కార్మికులకు జరిగిన ఇబ్బందులను సరి చేస్తామని, రానున్న రోజుల్లో ఎలాంటి వేధింపులు ఉండవని కార్మికులు యాజమాన్యానికి సహకరించాలని మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రామ్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్మిక నాయకులు, కార్మికులు ఈ ప్రతిపాదనకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలతో పాటు స్విమ్స్ కార్మికుల యూనియన్ నేతలు రవి, ముత్తు, సూరి, కోటయ్య, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపా అంతం దళితుల పంతం

**- తెలుగుదేశం ప్రభుత్వంలోనే దళితులకు సముచిత న్యాయం**
**- 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించడమే లక్ష్యం**
**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** వైకాపా పార్టీ అధికారం నుంచి గద్దె దించి తెలుగు దేశం పార్టీ ని 2024 సార్వత్రిక ఎన్నికలలో గెలిపించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా దళితులందరూ ఐక్యంగా ముందుకు రావాలని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పీటర్ ఆధ్వర్యంలో దళిత శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, తెలుగుదేశం నాయకులు చంద్ర ప్రకాష్, మాజీ మేయర్ కటారి హేమలత, జయం చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ గురజాల చెన్నకేశవులు నాయుడు, సీఆర్ రాజన్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఏం ఎస్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీలకు వైకాపా పార్టీ అధికారం లోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ చేసింది ఏమీ లేదని ఎస్సీలపై అనుచిత దాడులు, బలవంతపు కేసులతో కట్టడి చేస్తున్నారన్నారు. నిధులు లేని నామ మాత్రపు కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి ఆర్థికంగా దళితులను నిర్వీర్యం చేశారన్నారు. తెలుగు దేశం పార్టీ హయాంలో దళితులకు అనేక సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, ఇతర తెలుగుదేశం నాయకులు, ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాలకు చెందిన ఎస్సీ నాయకులు, తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది - డాక్టర్ మర్ధాల రవిబాబు



**రేణిగుంట, మేజర్ న్యూస్:** ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా రేణిగుంట మండలం వెదుళ్ళ చెరువు పంచాయితీ గిరిజన కాలనీ నందు అంటువ్యాధులు అనే అంశం మీద డాక్టర్ మర్ధాల రవిబాబు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వర యూనివర్సిటీ లోని మహిళా అధ్యయన కేంద్రం, ఎస్వి.యు బి.సి.డి.ఈ పాల్గొన్నారు. ఈ సంధ్భంగా ఆకాంక్ష స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్ధాల రవిబాబు మాట్లాడుతూ మానవుడికి అనేక రకాలైనటువంటి వ్యాధులు సంక్రమించడానికి ప్రధాన కారణం అవగాహన లేకపోవడం అంటువ్యాధులు అనేవి ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతాయి కాబట్టి అంటు వ్యాధుల్లో ముఖ్యంగా వైరస్ వ్యాధులు హెచ్ఐవి ఎయిడ్స్ ఆంత్రాక్స్ కరోనా వంటివి ఇవి ఎంతో ప్రమాదకరమైనవి వీటి పైన అవగాహన కలిగి మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉండే విధంగా ప్రతి ఒక్కరు మంచిగా పౌష్టి ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా సురక్షితంగా జీవించాలని తెలియజేసినారు. అనంతరం డాక్టర్ డి కోదండరామిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని మంచి పండ్లు ఆకుకూరలు కూరగాయలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలియజేసినారు అనంతరం డాక్టర్ డి రమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలు గర్భవతులైనప్పుడు మంచి పౌష్టికాహారం తీసుకుని రక్తహీనత అంటువ్యాధులకు గురికాకుండా దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి పార్థసారథి గిరిజన కాలనీలోని మహిళలు వృద్ధులు పిల్లలు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ సెలక్షన్స్‌లో 159 మంది

**- ఎస్ డీ హెచ్ ఆర్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక**
**- విద్యార్థులను అభినంధించిన చైర్మన్ చక్రవర్తి రెడ్డి**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** నగరంలోని న్యూ బాలాజీ కాలనీలో ఉన్న శ్రీ దేవపట్ల హరినాథ్ రెడ్డి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్ లలో 159 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఉష తెలిపారు. శనివారం ఎస్ డి హెచ్ ఆర్ కళాశాలలో ప్రముఖ యం యం సి కంపెనీ అయిన అల్ ట్రస్టీస్‌లో 129 మంది, సుథెరలాండ్‌లో 30 మంది ఉద్యోగాలకు తమ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు అని ప్రిన్సిపల్ ఉషా పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆ కళాశాల చైర్మన్ డివిఎస్ చక్రవర్తి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో చేరిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుటమే తమ విద్యాసంస్థల లక్ష్యమని పేర్కొన్నారు. కళాశాలలో చేరిన మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులకు ఇచ్చే శిక్షణ వల్ల తమ విద్యార్థులు వేలాదిమంది ప్రభుత్వ ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు సాధించగలుగుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న 319 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు . రాబోయే రోజుల్లో విద్యార్థులకు కాలానుగుణంగా మరిన్ని శిక్షణా కార్యక్రమాలను కళాశాలలో నిర్వహిస్తామని చక్రవర్తి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్ మెంట్ అధికారి మహదేవ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పాసు పోర్టు పోయింది

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆవుల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి పాస్పోర్ట్ పోయింది.. ప్రస్తుతం అతడు చిత్తూరు జిల్లా లోని గంగవరం మండలం లో నివసిస్తున్నాడు. గుండ్ల పల్లి నుంచి గంగవరం కు ఆటోలో వస్తుండగా గంగవరం ఫ్లై ఓవర్ వద్ద పాస్పోర్ట్ జారిపోయింది .దొరికిన వారు దయచేసి సమాచారం అందించగలరు. పాస్పోర్ట్ నెంబర్ : 5217027. పేరు : ఆవుల సుధాకర్ రెడ్డి ,తండ్రి : ఆవుల ప్రభాకర్ రెడ్డి,గుండ్లపల్లి గ్రామం,మేలుమాయి పోస్ట్, గంగవరం మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పిన్ కోడ్ 517408. పాస్ పోర్ట్ దొరికిన వారు పై అడ్రస్ లో తెలియజేయగలరని ఆవుల సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు..

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గంగాధర నెల్లూరుకు చెందిన దీపక్ కుమార్ సందర్భంగా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దాత మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చే యాత్రికులకు పరిసర ప్రాంతాల భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి రమేష్ కుమార్ భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్ డా. జె అరుణ



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** కట్టమంచి నగరపాలక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని నగర కమిషనర్ డా. జె అరుణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు అందించిన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో సరదాగా మాట్లాడారు. ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కమిషనర్ పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడారు. రానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేలా ఇప్పటినుండే ప్రణాళిక ప్రకారం విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. పరీక్షలు అంటే ఉన్న భయాన్ని తొలగించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను తగిన విధంగా ప్రోత్సహించి ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, సీఎంఎం గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పలమనేరులో ఈ నెల 16న శ్రీవారి కల్యాణోత్సవం

## జయప్రదం చేయండి : ఈవో

**- కళ్యాణోత్సవ పోస్టర్ - ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ్**



**పలమనేరు, మేజర్ న్యూస్ :** పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించ నున్న శ్రీవారి కల్యాణ మహోత్సవానికి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం టి టి డి ఈవో ధర్మారెడ్డి చేతుల మీదు గా శని వారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఈ ఓ ధర్మా రెడ్డి మాట్లాడుతూ... కూరగాయల పంపిణీ చేస్తున్న కాపుపల్లి రవీంద్రారెడ్డి పలమనేరు వాసుల విన్నపం మేరకు కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ పాల్గొని శ్రీవారి సేవకులకు తమ వంతు సహాయ సహకారాలను కూడా అందిస్తానని కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు పలమనేరుకు చెందిన శ్రీవారి సేవకులు కాపుపల్లి రవీంద్రారెడ్డి, కిషోర్ స్వామి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో శ్రీకాళహస్తి ఏడు గంగమ్మల జాతరను విజయవంతం చేద్దాం

**- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగల జాతర నిర్వహణపై గంగమ్మ కమిటీలు, అధికారులతో ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో సమీక్ష సమావేశం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, శ్రీకాళహస్తి వన్ టౌన్ సీఐ అంజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ విశిష్ట పండుగ అయిన ఏడు గంగల జాతరను విజయవంతనికి సమిష్టి కృషి చేద్దామన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున ఏడు గంగమ్మ తల్లికి సారెను సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొంటారు తెలిపారు. వన్ టౌన్ సిఐ అంజు యాదవ్ మాట్లాడుతూ అందరి సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ చేస్తామని, చక్కటి బందోబస్తు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ అత్యున్నత పారిశుద్ధ్యన్ని అందించడానికి కృషి చేస్తామన్నారు. జాతర నిర్వాహక కమిటీ అధ్యక్షులు స్వర్ణ మూర్తి మాట్లాడుతూ జాతర నిర్వహణకు అన్ని శాఖలు సహకరించాలని కోరారు. గంగమ్మలు మూలస్థానాలు చేరుకోవడంలో ఆలస్యం కాకుండా ఈ ఏడాది అమ్మవారి అభిషేకాన్ని రాత్రి పది గంటలకే చేపట్టి, 12:30 కి గంగమ్మలు మూలస్థానాలకు బయలుదేరే విధంగా చేయనున్నట్లు తెలిపారు. గంగమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ పోలీస్ బందోబస్తు పారిశుధ్యం పై మున్సిపాలిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలని తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజూరు బాలసుబ్రహ్మణ్యం, ఏడు గంగమ్మ జాతర కమిటీ సభ్యులు సెన్నేరు కుప్పం శేఖర్, మొగరాల గణేష్, కోళ హరినాథ్, పాలమంగళం సురేష్ గురుకుల్ రవి, శంకర్, జలకం కిషోర్, గురుమూర్తి, విజయ్ కుమార్, బాల,బాలా గౌడ్, యువ కిషోర్,రవి, కిరణ్, రవి, ప్రభాకర్, బుగ్గ హరి, లక్ష్మీపతి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అరకొండ్రం చంద్రమ్మకి నివాళులర్పించిన రామచంద్రపురం మండల టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలం సికె పల్లి పంచాయతీలో కారేపల్లి గ్రామానికి చెందిన అరకొండ్ర చంద్రమ్మ మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకుని రామచంద్రాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకలు తిరుమల్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి అరకొండ్ర చంద్రమ్మ పాతూదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కోటేశ్వర్ రెడ్డి, నాదముని రెడ్డి, మండల టిడిపి నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాము ఆదరించి భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి



**కుప్పం, మేజర్ న్యూస్:** నిత్యం కుప్పం ప్రజలకు అందుబాటులో ఉంటాము ఆదరించి భరత్‌ను కుప్పం ఎమ్మెల్యే గా గెలిపించాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గా కోరారు.కుప్పం మున్సిపాలిటీ పరిధిలోనీ 24 వ వార్డు బాబాయ్ మఠం,విజయ లక్ష్మి రోడ్‌లలో జగనన్నతో జనం – భరత్ అన్నతో మనం కార్యక్రమం స్థానిక వార్డు కౌన్సిలర్ సయ్యద్ అలీ ఆధ్వర్యంలో,మున్సిపల్ ఛైర్మన్ డా.సుధీర్ సమక్షంలో చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గా ప్రతి గడపగడపకుపోయి ప్రతి అక్కయ్యకు, ప్రతి చెల్లెమ్మకు ప్రతి అవ్వకు పసుపు కుంకుమ,చీరలను అందించారు.రానున్న ఎన్నికల్లో మీ బిడ్డ అనగా నా భర్త భరత్‌ని గెలిపించాలని..మీకు ఎల్లవేళలా అండగా ఉంటాం కష్టాల్లో సుఖాల్లో మేముంటామని ఆదరించండి అని కోరారు. ఈ కార్యక్రమంలో కుప్పం కౌన్సిలర్లు జగదీష్,రాజ్ కుమార్, ఆంజనేయ స్వామి గుడి ఛైర్మన్ కుమరేషన్, వార్డు సచివాలయం కన్వీనర్లు, పార్టీ ప్రెసిడెంట్లు, వివిధ కమిటీ మెంబర్లు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు, అక్క చెల్లెమ్మలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

**- విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంస్థ డిడి శ్రీనివాస్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నేడు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నగరంలోని స్థానిక మెసానికల్ గ్రౌండ్ సమీపంలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనము, చిత్తూరు నందు ఉదయం 10 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని జరుపబడును. ఈ కార్యక్రమమునకు జిల్లా కలెక్టరు, జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని, విభిన్న ప్రతిభావంతులైన ప్రభుత్వ ఉద్యోగస్థులకు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవానికి హాజరగుటకు ప్రభుత్వ సాదారణ సెలవు మంజూరు చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఇవ్వడమైనదని తెలిపారు.చిత్తూరు జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు విభిన్న ప్రతిభావంతుల కొరకు పని చేస్తున్న సంఘాల నాయకులు స్వచ్ఛంధ సేవా సంస్థలను ఈ సభకు హాజరై జయప్రదం చేయవలసినదిగా సహాయ సంచాలకులు,ఏ. వై.శ్రీనివాస్, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంస్థ, చిత్తూరు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## శాశ్వత ఉద్యోగ, ఉపాధి హక్కులకై ఉద్యమించాలి

**- ఎం.వినోద్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపాధి హక్కులు కోసం ఉద్యమించాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వినోద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఉమ్మడి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో 4వ మహాసభ ఆక్స్ఫర్డ్ డిగ్రీ కళాశాలలోనిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య వక్తగా హాజరైన వినోద్ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యావిధానం -2020 విద్యా రంగాన్ని కార్పొరేటికరణ చేయడంతో పాటు రాష్ట్రాల ఫెడరల్ హక్కులను కాలరాస్తుందని అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల ఊసే లేదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ ఎన్ఎల్, రైల్వేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, బొగ్గు గనులు అమ్మేస్తున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి తలమానికమైన విశాఖ ఉక్కును సైతం తెగ నమ్ముతున్నారని అన్నారు. 32 మంది బలిదానాలతో, 67 మంది ప్రజా ప్రతినిధుల రాజీనామాలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటికరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వెయ్యి రోజులకు పైగా ఆందోళన చేస్తున్న విశాఖ ఉక్కు కార్మికులకు పిడిఎస్యు అండగా నిలుస్తుందని అన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా కేజీ నుండి పీజీ వరకూ విద్యా వ్యవస్థ సంక్షోభంలో కూరుకుందని అన్నారు. ప్రపంచ బ్యాంకు విధానాలు కారణంగా పాఠశాలలను విలీనం చేయడంతో పాటు, టీచర్ పోస్టులను రద్దు చేస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బిసి, మైనార్టీ విద్యార్థుల పీజీ విద్యకు ఫీజు రియంబర్స్ మెంట్ ను దూరం చేసే 77 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిస్కారం కోసం పోరాడాలని అన్నారు. ఈ మహాసభలో పిడిఎస్యు రాష్ట్ర కోశ అధికారి జాకీర్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ ధృక్పధాన్ని పెంపొందించుకుని సమాజ మార్పులో భాగస్వామ్యం కావాలని అన్నారు. తొలగించిన డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం, మొఘలుల చరిత్ర, పీరియాడిక్ టేబుల్, భగత్ సింగ్ చరిత్రలకు సంభందించిన పాఠ్యంశాలను పునరుద్దరిం చాలని అన్నారు. కొఠారి కమిషన్ సూచించిన విధంగా కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం, జీడీపీలో 6 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందుగా పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నాయకులు. ముస్తక్. గురవయ్య, శివ, పృథ్వి, బాలాజీ ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కె రమేష్ ఐఎఫ్టియు పట్టణ నాయకులు మున్నూరు భాష తదితరులు పాల్గొన్నారు.

## యూటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వేమచంద్రారెడ్డి, రవీంద్ర

**పలమనేరు, మేజర్ న్యూస్:** యూటీఎఫ్ పలమనేరు మండల నూతన కమిటీ ని శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్, పలమనేరు నందు సర్వసభ్య సమావేశానికి జిల్లా కార్యదర్శి ఏ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు పి.సి. బాబు ఎన్నికల అధికారిగా ఏ కృష్ణమూర్తి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. గౌరవ అధ్యక్షులుగా హరి గోవిందయ్య, అధ్యక్షులుగా ఎస్. వేమచంద్రారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా బి.మంజుల రాణి, ఎస్ బషీర్, ప్రధాన కార్యదర్శిగా జి. రవీంద్ర, కోశాధికారిగా వి. భాస్కర్ ఎన్నికయ్యారు.అలాగే మండల కార్యదర్శిగా సహదేవయ్య, రమేష్ బాబు, జి .నాగరాజు, మహేశ్వరి, దేవి ప్రియ , బాలరాజు, ప్రత్యూష, కె.హేమలత, పి.రేవతి ఎన్నికయ్యారు. అదేవిధంగా జిల్లా కౌన్సిలర్లుగా ఎస్ వేమ చంద్రారెడ్డి, జి.రవీంద్ర, ఎస్. ఆరిఫ్, వి మురుగయ్య,టి. హరికృష్ణ, కె.సుబ్రహ్మణ్యం ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా కె. శేఖర్, సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్‌గా పి. శ్రీనివాసులు, మహిళా కమిటీ కన్వీనర్‌గా ఎస్. ఇందిరా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధికి, అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు గురుమూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ సి పి ప్రకాష్, జిల్లా నాయకులు ప్రసన్నకుమార్ పలమనేర్ డివిజన్ పరిధిలోని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్ తెలిపారు. శనివారం రొంపిచెర్ల-2 సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం ఫేస్-2 కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహిస్తున్నదని అన్నారు. శ్రీరాములవారి గుడి వీధిలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మండలంలో అన్ని రకాల అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామాల్లో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. మళ్ళీ వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అమరనాథ్, ఎంపీడీఓ రాజేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ రెడ్డి, ఈవో నాగరాజ, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్సీపీ నాయకులు కరీముల్లా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, ఖాదర్ బాషా, అల్లాబక్షు, శ్రీపతి, ముజీబ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్లను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటినగరం మండలంలో ఉన్న 86, 87,90,91 పోలింగ్ బూత్లను మండల ప్రత్యేక అధికారి త్రిశూల్ శనివారం పరిశీలించారు. వీరి వెంట తాసిల్దార్ రవి కుమార్ రాజు, బిఎల్వోలు, కంప్యూటర్ ఆపరేటర్ ఆపరేటర్ జయచంద్ర పాల్గొన్నారు.



# బాల్యవివాహాలను అరికట్టండి

**గుడిపాల, మేజర్‌న్యూస్:**
గుడిపాల మండల కేంద్రంలో వెలుగు మండల సమైక్య కేంద్రంలో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక కార్యక్రమాన్ని ఏపీఎం సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఏపీఎం సుధారాణి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు సమాన హక్కు కల్పించాలని మహిళల పట్ల మర్యాదగా నేర్చుకోవాలని, మహిళలు ప్రతి ఒక్కరూ చదువుపై శ్రద్ధ చూపాలని తెలిపారు సమాజంలో స్త్రీలను జరిగే అన్యాయాలను అరికట్టాలని మహిళలకు సూచించారు.స్త్రీలు, పురుషుల సమాన హక్కు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు నిర్మూలన చేయాలని స్త్రీలకు సమాజంలో గౌరవం ఇవ్వాలని ఆమె తెలిపారు. రక్తహీనత, బాలికల విద్య , పలు అంశాలపై



అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క మహిళలు చదువుకుంటే సమాజంలో ప్రయోజకులు అవుతారని ఆమె తెలిపారు. సమాజంలో పురుషులు సమానంగా స్త్రీలను గౌరవించాలని ఆయన తెలిపారు. సంఘం సభ్యుల ద్వారా స్త్రీల పట్ల అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించారు. స్త్రీల వ్యతిరేక దినం ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సుధారాణి, సిసి లోకనాథరెడ్డి, సంఘమిత్ర సంఘం సభ్యులు ఆశా వర్కర్లు, మహిళా పోలీస్, ఏఎన్ఎంలు, అంగన్వాడి ఉపాధ్యాయులు, సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్ తెలిపారు. శనివారం రొంపిచెర్ల-2 సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం ఫేస్-2 కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహిస్తున్నదని అన్నారు. శ్రీరాములవారి గుడి వీధిలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మండలంలో అన్ని రకాల అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామాల్లో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. మళ్ళీ వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ అమరనాథ్, ఎంపీడీఓ రాజేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ రెడ్డి, ఈవో నాగరాజ, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్సీపీ నాయకులు కరీముల్లా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, ఖాదర్ బాషా, అల్లాబక్షు, శ్రీపతి, ముజీబ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీ అమలు - ఎమ్మెల్సీ భరత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా శనివారం కుప్పం మండలం గరికిచీనేపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ భరత్ పర్యటించారు. ఈ సందర్భంగా



పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసిపి కి అండగా ఉండి ఆశీర్వదించాలంటూ విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికలకు ముందు తెలంగాణ, ఆంధ్ర ముఖ్యమంత్రుల నీళ్ల డ్రామా ఆపాలి

**- మాజీ ఎంపీ చింతామోహన్**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు తెలంగాణ ఆంధ్ర ముఖ్యమంత్రులు నీళ్ళ డ్రామా ఆపాలని కాంగ్రెస్ మాజీ ఎంపీ చింత మోహన్ విమర్శించారు. శనివారం అయినా ప్రెస్ క్లబ్లో విలేకరులతో మాట్లాడుతూ లక్షల కోట్ల విలువ గల ఇసుక ఎవ్వరికీ పంపుతున్నారని, జీఎస్టీ ఎందుకు




వసూలు చేయలేదని ప్రశ్నించారు. కేంద్రం విజిలెన్స్ ఎన్స్ ఫోర్స్ మెంట్ అధికారులు నిజాయితీగా ఉండాలని తమిళనాడులో ఒక విధంగా ఆంధ్రాలో మరో విధంగా జిఎస్టి పన్నులు వేస్తున్నారని దీనికి కేంద్ర ఆర్థిక మంత్రి, నిర్మల సీతారామన్ సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. గతంలో తిరుపతి అభివృద్ధికి కేంద్ర నుండి నిధులు తెచ్చి పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు అధికార పార్టీ నాయకులు తిరుపతి అభివృద్ధి కోసం అంటూ భక్తులు స్వామికి సమర్పించిన టిటిడి నిధులను తీసుకోవడం ఎంతవరకు సమంజసం కాదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చేతనైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావాలని సూచించారు. గతంలో తిరుచానూరు ఆలయం చాలా పవిత్రంగా ఉండేదనీ, నేడు యాత్రికుల వద్ద పోలీసులు వసూలుకు పాల్పడుతూ దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. అధికార పార్టీ చేస్తున్న సామాజిక సాధికార యాత్రలో సామాజికం ఎక్కడుందని ప్రశ్నించారు. హెూర్డింగులలో ఒకే సామాజిక వర్గం ఫోటోలు వేసి సాధికారత ఎలా సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోండి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** అర్హులైన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ అమరనాథ్ తెలిపారు. శనివారం బీఎల్వోలతో, ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పోలింగ్ బూత్ లలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు వయసు పైబడిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి అర్హులని అన్నారు. అన్ని గ్రామాల్లో తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయడం జరిగిందన్నారు. ఓటరు మృతి చెందిన, అలాగే వివాహాలు అయి వేరే ప్రాంతాలకు వెళ్ళి అక్కడ ఓటు నమోదు చేసుకొని వున్న అలాంటి ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడం జరిగిందన్నారు. ఓటరుకు ఓటు రెండు చోట్ల వుంటే ఓటరుకు అనుకూలంగా వున్న చోట ఓటును వుంచి, మరొక చోట ఓటును తొలగించేలా బీఎల్వోలకు తెలపడం జరిగిందని తెలిపారు. ఓటర్లు దీనిని దృష్టిలో వుంచుకొని ఓటు ఒక చోట వుండేలా చూసుకోవాలని కోరారు.అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ రెడ్డి, వీఆర్వో లు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## మిశ్రమ దానాన్ని రైతులు వినియోగించుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పాడి రైతులు మిశ్రమ దానాన్ని వినియోగించుకోవాలని వైస్ ఎంపీపీ బట్టే రమణ సుబ్రహ్మణ్యం కోరారు. శనివారం బ్రాహ్మణపల్లి సచివాలయం పరిధిలోని పాడి రైతులకు ఏడూ టన్నుల మిశ్రమ దానాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిశ్రమ దాన వలన పాల దిగుబడి అధికంగా వస్తుందని దీని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి రాజేష్, విఎఎస్ జరిన, ఉప సర్పంచ్ కేసులు, బ్రాహ్మణపల్లి సచివాలయం కన్వీనర్ వెంకటేష్, రైతులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఫ్యాక్టరీ బకాయిలు చెల్లించేవరకు పోరాటం ఆగదు : దాసరి జనార్ధన్



పిచ్చాటూరు, మేజర్‌న్యూస్: నింద్ర మండలంలోని నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు తోలిన రైతులకు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు 36 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించే వరకు పోరాటం కొనసాగుతుందని చెరుకు రైతుల సంఘం ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ వద్ద నేడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు రైతుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ ,ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన 36 కోట్ల రూపాయలను గత నాలుగు సంవత్సరాలుగా చెల్లించకపోగా నేడు ఫైనాన్స్ కంపెనీని అడ్డుపెట్టుకొని వేలం వెయ్యనికుంట అడ్డుకొంటూ ఈరోజు కోర్టు ద్వారా కమిషన్ తీసుకోరావడం దారుణమని విమర్శించారు.కోర్టు కమిషన్ను గో బ్యాక్ కమిషన్ అంటూ రైతులకు బకాయిలు చెల్లించాలని నినాదాలు చేస్తూ రైతులు పెద్ద ఎత్తున ఫ్యాక్టరీ ఎదుట కోర్టు నుంచి వచ్చిన కమిషన్‌ని అడ్డుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రైతులు కోర్టు కమిషన్ను అడ్డుకోవడంతో ఉద్రుత వాతావరణం ఏర్పడింది ఇంతలో స్థానిక సీఐ శ్రీనివాసంతి ఎస్ఐలు శివశంకర్ నరేష్ జోక్యం చేసుకొని పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు నాలుగున్నర సంవత్సరాలుగా బకాయిలు చెల్లించకపోగా ఫైనాన్స్ కంపెనీ ఏవిధంగా ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుంటుందో సమాధానం చెప్పాలని కోర్టు కమిషనర్ను నిలదీశారు ఈ సందర్భంగా కోర్టు కమీషనర్ తాను వచ్చింది కోర్టు ఆదేశాల మేరకే వచ్చానని రైతుల బకాయిలు విషయం కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్తానని నాలుగవ తేదీన కోర్టులో వాయిదా ఉంది రైతులకు కూడా ఈ కేసులో ఇంప్లీఎడ్ కావాలని కోరడంతో కోర్టు కమిషన్ ఏమి చేయ లేక వెళ్లిపోవడం జరిగింది.

## కొళ్ళాగుంట సచివాలయం ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలి



కార్వేటినగరం, మేజర్ న్యూస్: జి.డి.నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం కొళ్ళాగుంట సచివాలయం పరిధిలో ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలికార్యక్రమ జరిగింది ఈ కార్యక్రమంలో జగనన్న ప్రభుత్వంలో అందిన పథకాలపై మండల కన్వీనర్ శేఖర్ రాజు సింగిల్ విండో అధ్యక్షులు లోకానాథ రెడ్డి వివరించారు. మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచి మునికృష్ణయ్య సభను ఉద్దేశించి మాట్లాడారు. సర్పంచి దివ్యగాంధి, ఎంపీటీసీ శ్రీనివాసులు, జెండాని ఆవిష్కరించారు.. అనంతరం పార్టీ అధ్యక్షులు మండల నాయకుల సమక్షంలో పార్టీ జెండా ఆవిష్కరించారు అనంతరం 10 గృహాలను జేసీఎస్ కన్వీనర్ పురంధర్ మరియు నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లతో కలిసి సందర్శించి గత ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన మోసపూరిత హామీలను అలాగే మన జగనన్న ప్రభుత్వంలో నెరవేర్చిన హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మురళీ, ఈవో పి ఆర్ డి లక్ష్మీపతి, సచివాలయం కన్వీనర్లు సుబ్బారావు, అయ్యప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సచివాలయ సిబ్బంది, గృహసారదులు, వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజయవంతంగా నిరంతర వైద్య విద్యా కార్యక్రమం



తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్: డాక్టర్ వైయస్సార్ వైద్య విశ్వవిద్యాలయం వారి సూచనలు మేరకు శనివారం ఎస్ వి వైద్య కళాశాలలోని జోనల్ స్థాయి ఫారెన్సిక్ వైద్య విభాగంలో నిరంతర వైద్య విద్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇందులో కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, జిల్లాల ప్రభుత్వ వైద్య , ప్రైవేటు వైద్య కళాశాలలో ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం పీజీ వైద్య విద్యార్థులు గైనకాలజీకి చెందిన పీజీలు, అధ్యాపకులు సైకియాట్రికి చెందిన పీజీలు అధ్యాపకులు, జోనల్ స్థాయిలో తెలిపిన వైద్య కళాశాలలు వైద్య విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల అదనపు ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ (అకాడమిక్,) డాక్టర్ వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్ ), రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు, గవర్నమెంట్ వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, ఫోరెన్సిక్ మెడిసన్ విభాగపు అధిపతి డాక్టర్ శశికాంత్‌తో పాటు ఈ కార్యక్రమం ఆర్గనైజింగ్ చైర్మన్, డాక్టర్ సేపూరి రామ్మోహన్‌లు ప్రారంభించారు. బెంగళూరు, వైజాగ్ నుంచి వచ్చిన ప్రొఫెసర్లు స్థానికంగా ఉన్న సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ భాస్కర్ రెడ్డి వైద్య విద్యార్థులకు జరుగుతున్న "మెడికల్ లీగల్ ఆస్పెక్ట్స్ ఇన్ రిప్రొడక్టివ్ సిస్టం" కు సంబంధించి విస్తృతంగా పలు అంశాల గురించ చర్చ సమావేశం నిర్వహించారు. లైంగిక సమస్యలు వంధత్వము, నపుంసకత్వం, ఆధునిక పద్ధతుల ద్వారా సంతానం పొందడం, సరోగసి అద్దె గర్భము వంటి అంశాలపై బోధించారు. దీని వలన ప్రజలలో ప్రతి ఒక్కరికి అవసరమైన ఈ అంశం పైన వైద్యులలో వైద్య విద్యార్థులలో అవగాహన పెరగడం ద్వారా సంఘంలో మంచి వైద్యులుగా నిలిచిపోతారని తెలిపారు. చట్ట పరిధిలో వారు ఏమి చేయగలరో లైంగిక సమస్యల నుంచి బయటపడడానికి వైద్యులు అవలంబించిన పద్ధతులను చట్టపరిధిలో వైద్యులు చేయగలిగిన చేయవలసిన పరీక్షలు వాటి గురించి అవగాహన పెరగడం వల్ల ఈ రకమైన సమస్యలతో బాధపడుతూ బయటకు చెప్పుకోలేని అనేకమంది మానసిక శారీరక రోగాలకు వైద్యం ఉపశమనం కలిగే అవకాశం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారిన్సిక్ విభాగ వైద్యులు, దాదాపు అన్ని విభాగాల నుంచి 150 మంది పీజీ వైద్య విద్యార్థులు యూజీ వైద్య విద్యార్థులు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ, వీర కిరణ్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి

**- డిప్యూటీ కలెక్టర్ భవాని**



ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్: ఎస్ఆర్ పురం మండలం లోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ప్లస్ ఉన్నత పాఠశాల నందు శనివారం 136, 137,138 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ భవాని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ... కొత్త ఓటర్ల చేర్పులు, మరణించిన వాళ్లు , ఆడపిల్లలు పెళ్లయి వెళ్లిపోయిన వాళ్లను తొలగించారా లేదా? జంక్ వోటర్స్ కరెక్షన్స్ చేశారా? అని మండలరెవెన్యూ అధికారి బెన్ను రాజు, బి ఎల్ వో లు శేఖర్, కనకరాజు,మునినాదయ్య లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఒడ్డుపల్లి ప్రాథమిక పాఠశాల ఆరిమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీ చేశారు వీరి వెంట సూపర్వైజర్ నరసింహులు ఆర్ఐ ప్రభాకర్ మండలసర్వేర్ మురళి, కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ప్లస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన ఓటు ఉందో లేదో సరిచూసుకోండి - మహబూబ్ బాషా



రేణిగుంట, మేజర్‌న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లు అందరూ తప్పనిసరిగా తమ ఓట్లు ఉన్నయో లేదో సరిచూసుకోవాలి అని రేణిగుంట టీడీపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా సూచించారు. శనివారము రేణిగుంట పంచాయతి పరిధిలోని సీబీఐడి కాలనీలో ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఓటర్ వెరిఫెక్షన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్టలలో ఎక్కడైనా దొంగ ఓట్లు గుర్తిస్తే స్థానికులు, ప్రజలు తమ దృష్టికి తేవాలని కోరారు. బి.యల్.ఓ. లు సైతం ఎలాంటి రాజకీయ ఒత్తులకు గురికాకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీబీఐడి కాలనీ టీడీపి నాయకుడూ శంకరయ్య , పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా ఆకాశ దీపం

**- శ్రీకాళహస్తీశ్వర స్వామీ దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా సాయంత్రం ఉంజల సేవ మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో కేస్ రామారావు పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, దేవస్థానం పాలక మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు ఆలయ అధికారులు వేద పండితులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా నుంచి దొంగ ఓట్లను తొలగించండి

**- 2019 ఎన్నికలలో వుండిన పోలింగ్ కేంద్రాలను యధావిధిగా వుంచాలి - చంద్రగిరి టిడిపి యంయల్ఏ అభ్యర్థి పులివర్తి నాని**



రామచంద్రపురం, మేజర్ న్యూస్: రామచంద్రాపురం మండలంలో గతంలో నమోదు చేసిన దొంగ ఓట్లను తొలగించాలని తెలుగు దేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నాని తాశీల్దారు చిన్న వెంకటేశ్వర్లుకి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.2019 ఎన్నికలప్పుడు వుండిన పోలింగ్ కేంద్రాలను యధావిధిగా వుండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలను యంయల్ఏ చెవిరెడి ఒత్తిడికి తలొగ్గి ఇష్ట రాజ్యంగా దొంగచాటుగా మార్పులు చేసి ఓటర్లను ఇబ్బంది పెట్టడం తగదన్నరు.

ఓటరు జాబితాల్లో పలు తప్పిదాలు చోటు చేసుకున్నాయని ఇప్పటికే పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చినా సవరించకపోవటం బాధాకరమన్నారు. మృతిచెందిన, గ్రమాన్నే వదిలి వెళ్ళిపోయినవారిని గుర్తించి తొలగించాలని కోరినా అధికారులు చర్యలు చేపట్టక పోవటంలో వున్న లెక్కలేని తతనాన్నే నాని తప్పు పట్టరు.తండ్రి పేరును,అభ్యర్థి పేరుగా, అభ్యర్థి పేరును తండ్రి పేరుగా మార్చి పలు చోట్ల ఎంట్రి చేయటం తమ పరిశీలనలో బయట పడ్డాయని వాటిని తొలగించమని వివరాలను అందించామన్నరు.ఒక కుటుంబంలోని ఓట్లను ఒకే చోట వుంచకుండా వేరువేరు చోట్ల నమోదు చేశారని వాటిని ఒకే చోట వుండేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. తప్పులను సవరించలేక పోతే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులకు పిర్యదు చేయడమే కాక, న్యయస్థనాలను కూడా ఆశ్రయించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,యువత, మహిళలు,కార్యకర్యలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రకు మన గ్రామ యువత ప్రతి ఒక్కరూ నమోదుచేసుకోండి



**: సర్పంచ్ కందాటి మోహన ప్రియ**

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** శాసనసభ్యులు బియ్యపు మధుసూదన రెడ్డి ఆదేశాలు మేరకు మండల ఇంచార్జి గున్నేరి కిషోర్ కుమార్ రెడ్డి సూచనలతో ఏర్పేడు మండలం యండి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహన ప్రియ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించదలచిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పట్ల అవగాహన సదస్సు నిర్వహించబడినది. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన ప్రియ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో క్రీడలను ప్రోత్సహించడానికి గ్రామీణ యువతలో ప్రతిభను వెలికితీయటానికి జగనన్న ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో సరికొత్త కార్యక్రమానకి శ్రీకారం చుట్టిందని ఈ కార్యక్రమంలో మన గ్రామంలోని ప్రతి ఒక్క యువతీ యువకులు పాల్గొనేలా వారందరకీ అవగాహన కల్పించి పేర్లు నమోదుచేయించాలని సచివాలయ సిబ్బందిని వాలంటీర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లోకముని సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటరుగా పేరు నమోదు చేసుకోండి

**- డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పోతుగుంట గురవయ్యానాయుడు తనయులు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలో ఎస్వీయే ప్రభుత్వ పురుషులూ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం ఆయన 'ఓటు మన హక్కు ఓటు మన భవిష్యత్తు' అనే కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున రాష్ట్ర ఎన్నికలు కమిషను ఓటరు నమోదు కార్యక్రమంపై దృష్టి సారించిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 2,3వ తేదీల్లో ఓటరు నమోదు, చిరునామాలు మార్పు, సవరణల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తోందన్నారు. ఇందుకోసం ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు బీఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. అక్కడకు వెళ్లి అర్హులైన వారు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశం అర్హులైన వారు వినియోగించుకోవాలని డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు కోరారు. ఓటు హక్కు వినియోగం ద్వారా మంచి ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించవచ్చని రాజేష్ నాయుడు తెలిపారు.

# శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో కాల్ సెంటర్ ప్రారంభం

**- భారీ వర్షాలకు త్రాగునీరుకు కొరత ఉండదు - శ్రీకాళహస్తి పట్టణం కమిషనర్ ఎం రమేష్ బాబు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆదేశాలు మేరకు జిల్లాలో రానున్న 72 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ వారు హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం మునిసిపల్ కమిషనర్ ఎం. రమేష్ బాబు పట్టణంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగింది. వార్డులు వారిగా శ్రీకాళహస్తి మున్సిపాలిటీ ఉద్యోగులను నియమించి ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని ఆదేశాలు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపల్ సిబ్బంది, సచివాలయం, సిబ్బంది అందరూ తుఫాను ముప్పు తొలుగునంత వరకు అందుబాటులో వుండాలని ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలో



ఎక్కడ ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించాలని, పట్టణ ప్రజలు అత్యవసర దృష్ట్యా నీటి సరఫరాలలో ఎటువంటి అవాంతరాలు వచ్చిన వెంటనే, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. లలిత, 9000030436, పి. వి. శ్రీలత, అసిస్టెంట్ ఇంజనీరు, వి. సాయి సింధు, అసిస్టెంట్ ఇంజనీరు 9100929870 శానిటేషన్ విభాగంలో శానిటరీ ఇన్స్పెక్టర్, ఇ. శ్రీనివాసులు 9000060797 బాల క్రిష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ 8919351660లను తెలియజేయవలసి నదిగా, అదేవిధంగా పురపాలక సంఘంలో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగినదని, ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే కాల్ సెంటర్ ఫోన్ చేసి తెలపాలని కోరారు , అధికారులు, ఎం. షర్మిల్ల బేగం, జూనియర్ అసిస్టెంట్, షాజహాన్ 9908799039, కె. దివ్య హాసిని, మొహిద్దిన్ 8978219995, ఎం. శ్రీనివాసులు, షెహన్ షా 9885307393 అధికారులకు సమాచారంను అందించవలసినదిగా తెలిపారు.

**8వ విడత భూ పంపిణీ కార్యక్రమం**

## అసైన్మెంట్ భూమి పంపిణీ



**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని ఎస్ ఎల్ వి కల్యాణ మండపంలో శనివారం సంబంధించి 8వ విడత అసైన్మెంట్ భూముల పంపిణీ, భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో శనివారం పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ముఖ్య అధితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ అర్హతున్న లబ్ధిదారులకు అందరికి భూపంపిణీ చేయడం జరిగింది. రాని వారు ఎవరు బాధ పడకండి సంక్రాంతి లోపు అర్హులైన మిగిలిన వారికి భూ పంపిణీ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మాట్లాడుతూ ఇంతకు ముందు ఉన్న ముఖ్యమంత్రుల కంటే ప్రస్తుతం ఉన్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భూమిలేని పేదలందరికి భూములు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర పాలఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా మాట్లాడుతూ అర్హత ఉన్న పేదలకు భూమి ఇవ్వాలనే సంకల్పంతో ఈరోజు ఇచ్చిన మాట ప్రకారం భూ పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో 5మండలాల ఎంపిపిలు,జెడ్పిటిసిలు,కన్వీనర్లు, ఎంపిటిసిలు,నామినేటెడ్ పదవుల అధ్యక్షులు,చిత్తూరు,పలమనేరు ఆర్డీవోలు చిన్నయ్య, మనోజ్ కుమార్ రెడ్డి,తహసీల్దార్ లు ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 5 మండలాలో మొత్తం 765మందికి మొత్తం 850.675 ఎకరాల భూమి పంపిణీ చేశారు. ఇందులో అధికంగా 525 మందికి భూ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినందుకు మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్ కుమార్ రెడ్డీ,అధికారులను,స్థానిక ప్రజాప్రతినిధులను,నాయకులను ఎమ్మెల్యే అభినందించడం జరిగింది.

## ఎమ్మెల్యే ఆదేశాలతో పంట పొలాలలో నీళ్లు

**: పాత గుంట గురవారెడ్డి**



**ఏర్పేడు మేజర్ న్యూస్:** మండలంలోని పాత వీరాపురం గ్రామంలో పంట కాలువ ద్వారా నీళ్లు పొలాల్లోకి రాకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో మండల ఇన్చార్జ్ గున్నేరు కిషోర్ రెడ్డి సూచనలతో పాతగుంట గురువారెడ్డి తన సొంత నిధులతో చెరువు నుంచి పంట పొలాలకు నీళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతగుంట మంజుల, మాజీ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి,వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, రెడ్డివారి మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కోదండరామిరెడ్డి పాల్గొన్నారు.

## కారుతో సహా మద్యం స్వాధీనం,పరారీ లో నిందుతులు



**పలమనేరు మేజర్ న్యూస్ :** అక్రమంగా ఓ కారు లో మద్యం తరలిస్తూ పోలీసులను చూసి కారును మద్యం ను వదిలేసి పారిపోయిన సంఘటన శుక్రవారం గంగవరం పరిధిలో చోటుచేసుకుంది. పలమనేరు ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో అధికారులు తెలిపిన వివరాల మేరకు..... శుక్రవారం పలమనేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని గంగవరం మండలం లోని దండపల్లి క్రాస్ నందు వాహనాల తనికీలు చేయ చుండగా ఒక హ్యుండై అస్సెంట్ కార్ మమ్ములను చూసి వేగంగా ముందుకు పోవడం అంతటా ఇన్స్పెక్టర్ అనుమానముతో ఆపి దానికి ప్రయతించగా మా బొలెరో వాహనాన్ని డికోని ముందుకు పోయి మదనపల్లె రోడ్ నందు మబ్బువారి పల్లి బస్సు స్టాప్ వద్ద ఆగిపోగ సదరు వాహనము నుంచి రాత్రి సమయములో వాహనమును వదిలి వేసి ఇద్దరు వ్యక్తులు పారి పోవడం జరిగిందన్నారు . సదరు వాహనమును ఇన్స్పెక్టర్ సిబ్బంది పరిశిలించి చూడగా నలబై కర్ణాటక రాష్ట్రం మద్యం బాక్సులు ను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కేసు కు సంబంధించి వాహనములో లభ్యమైనా ఆర్ సి ప్రకారం సదరు వాహనం ఆర్ తంగవేలు, తండ్రి పేరు : రత్నం. బాలకృష్ణాపురం గ్రామం , తుంగుండ్రం పోస్ట్. పాలసముద్రం మండలం చిత్తూరు జిల్లా కాగా ఉండినది సదరు హ్యుండై అస్సెంట్ కారును మరియు నలబై మద్యం బాక్సులు గల మొత్తం 3024 టెట్రా ప్యాకట్ లను సీజ్ చేసి కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. సదరు మద్యం కేసులు మరియు పట్టుబడిన వాహనం విలువ సుమారు 4 లక్షల రూపాయులు గా ఉంటుందని తెలిపారు. . ఈ దాడులలో యస్ ఈ బి ఇన్స్పెక్టర్, యల్లయ్య, సబ్ ఇన్స్పెక్టర్, రామదాసు, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, దేవరజులు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి అనిమల్ కాల్సియం



**గంగవరం మేజర్ న్యూస్** పశువుల కోసం ప్రత్యేకంగా అనిమల్ ఓరల్ క్యాల్షియం ను అందుబాటులోకి తెస్తున్నట్లు ఇండో కాన్ వెట్ ఫార్మా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ప్రాజెక్టు అధినేత ఏ గోవర్ధన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం మండలంలోని పారిశ్రామిక వాడలో క్యాన్ కాల్ మాక్సిమా మరియు అల్టిమా అనే పేరుతో పేరుతో ప్రాంతీయ కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ వి యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ శోభామని, డాక్టర్ సూర్యనారాయణ, పంజాని మండల వైద్యాధికారి డాక్టర్ సుధానిది ఈ సందర్భంగా ఎమ్ డి వెంకట అమర్నాథ్ రెడ్డి, ప్రాజెక్టు అధినేత గోవర్ధన్ మాట్లాడుతూ పడమటి మండలాల్లోని రైతులు ఎక్కువగా పాడి పరిశ్రమల పైన ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసమే ఈ ప్రాంతంలో తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పాడి పరిశ్రమలోని ద్వారా పాడి పశువుల పరిరక్షణ కోసం వాటి సంరక్షణ పై పలు సూచనలను వారు తెలియజేశారు. ఓరల్ క్యాల్షియం యొక్క ప్రాధాన్యతను రైతులకు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీజ డైరీ పరాగ్ డైరీ, దొడ్ల, వల్లభ డైరి అధికారులతో పాటు పెద్ద ఎత్తున పాడి రైతులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు, సవరణ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

## - పోలింగ్ కేంద్రాల తనిఖీలో ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** బిఎల్వోలు తమకు అందే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో విచారించి దస్త్రాలను జత చేయడంతో పాటు సంబంధిత వ్యక్తుల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్యతో కలిసి నగరంలోని సంతపేట, కట్టమంచి, దొడ్డిపల్లి ప్రాంతాల్లోని 36, 33, 32, 29, 34, 35, 18, 19, 20, 27, 12, 13 పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రత్యేక ఓటు నమోదు అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. బిఎల్ఓ ల వద్ద ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. ఫారం- 6, 7, 8, 8ఎ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? దరఖాస్తులకు సంబంధించి దస్త్రాలు సమర్పించారా లేదా? సంతకాలు చేశారా వంటి వివరాలను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 18, 19 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఫారం-6 ద్వారా ఓటు నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సంఘం మర్గనిర్దేశాల ప్రకారం బిఎల్వోలు ఆదివారం నిర్దేశించిన సమయంలో పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉండి ఓటరు నమోదు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులను సేకరించాలన్నారు. ఓటర్ నమోదు



ప్రక్రియలో ఎలాంటి పొరబాట్లకు తావివ్వరాదన్నారు. సూపర్వైజర్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఏసిపీ రామకృష్ణుడు, సీఎంఎం గోపి, బిఎల్వోలు పాల్గొన్నారు.

# కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



దేవళం పేట పాఠశాల ఆవరణంలో చెట్లు నాటుతున్న ఉపాధ్యాయులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రోజురోజుకు పెరిగిపోతున్న గాలి కాలుష్యాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయిని లీలావతి కోరారు. మండలంలోని దేవళంపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వాహనాల ద్వారా, పరిశ్రమల ద్వారా విలువడుతున్న విష వాయువుల వలన అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, దీని నియంత్రణకు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి సమిష్టిగా కృషి చేయాలన్నారు. కార్బన్డయాక్సైడ్ ద్వారా గాలి కాలుష్యం పెరిగిపోతోందని, దీని నియంత్రణకు ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కార్వేటినగరం నందు కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి లావణ్య ఆధ్వర్యంలో వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే నిర్వహించబడింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయాలు రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలియని వారి కోసం అవగాహన సదస్సు నిర్వహించి వారిని చైతన్యవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డిజిటల్ డివైడ్ అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ బాలసుబ్రహ్మణ్యం ఆచ్చారి ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ లత వ్యాయామ విద్య అధ్యాపకులు ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ వెరిఫికేషన్ ప్రారంభం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఓటర్ వెరిఫికేషన్ కు సంబంధించి రెండు రోజులపాటు ఈసీ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో కుప్పం ప్రాంతంలో శనివారం పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. కొత్త ఓట్ల చేర్పు అదేవిధంగా ఓటర్ల తొలగింపు మార్పులకు సంబంధించి రెండు రోజుల పాటు ఓటర్లు తమ అభ్యంతరాలను అధికారులకు తెలియజేయవచ్చు. ఓటర్ వెరిఫికేషన్ కేంద్రాల వద్ద బిఎల్ వోలు ఓటర్ల జాబితాను ఏర్పాటు చేశారు. కాగా, రాజకీయ పార్టీల నేతలు సైతం దగ్గరుండి అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, 20వ వార్డ్ కౌన్సిలర్ సోమశేఖర్, కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.



# పన్ను చెల్లింపులు డిజిటలైజ్ చేయడం వల్ల ఆదాయ పనుల వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుంది

## - జాయింట్ కమిషనర్ తోట వంశీధర్



తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:
ఇనిస్ట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ఇన్ టాక్సేషన్ అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి రీజియన్ ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ తోట వంశీధర్ ఐఆర్ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్ను మదింపు చెల్లింపుల పద్ధతులను డిజిటలైజ్ చేయడం వలన ఆదాయపన్నుల వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుందని అన్నారు. ఇలాంటి ఆధునీకరణ పద్ధతి వలన ఆదాయ పన్ను మదింపుదారులకు, చిలింపుదారులు ఉభయలకి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఇలాంటి వినూత్న సదస్సులను నిర్వహిస్తూ ప్రజలకు అవగాహనను పెంపొందిస్తున్న ఇనిస్ట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఆల పార్థసారథిని సభ ముఖంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మోహన్ రాజు, తిరుపతి చాప్టర్ జాయింట్ సెక్రెటరీ షేక్ ముస్తాక్, ట్రెజరర్ రాధా రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో మార్పులకు అవకాశం

## - ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలను పరిశీలించిన ఓటర్ నమోదు అధికారి హరిత



ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఓటర్ నమోదు అధికారి హరిత

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నియోజక వర్గం లోని ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, ఉంటే తెలియజేయాలని, కొత్త ఓటు నమోదుకు అవకాశం కల్పిస్తున్నామని, చేపడుతున్న ఓటరు జాబితా నమోదును సక్రమంగా చేపట్టాలని ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. ఓటర్ నమోదు మార్పులు చేర్పులకు అవకాశం కల్పిస్తూ రెండు రోజులు పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణపురంలోని ఎలిమెంటరీ స్కూల్, జడ్పీ హైస్కూల్లోనూ, సుబ్బారెడ్డి నగర్ లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలోని శిబిరాలను పరిశీలించారు. నగరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రాలలో ఆయా ప్రాంతాల ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంచామని చెప్పారు. ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ముసాయిదా ఓటర్ జాబితాలో పేర్లను పరిశీలించుకోవచ్చని, ఒకవేళ తమ పేర్లు ఓటర్ లిస్టులో లేకపోతే వెంటనే నమోదు చేయించుకోవాలని, అలాగే మరణించిన వారి ఓట్లు జాబితాలో ఉన్నట్లయితే సరైన ఆధారాలతో జాబితాలో నుంచి ఆ ఓట్లను తొలగించేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులైన బూత్ లెవెల్ ఏజెంట్లకు సమాచారం ఇచ్చి, వారికి ముసాయిదా జాబితాను చూపించి, అందులో ఏవైనా చేరికలు, మార్పులు ఉంటే వ్రాతపూర్వకంగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. అలాంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఓటర్ నమోదు అదనపు అధికారి, తాహాసిల్దార్ వెంకటరమణ వున్నారు.

# బిఎల్వోలు కచ్చితంగా పోలింగ్ కేంద్రంలోనే ఉండాలి



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** ప్రత్యేక ఓటర్ల నమోదు అవగాహన రోజుల్లో సంబంధిత బిఎల్వోలు వారి పోలింగ్ కేంద్రంలో నిర్దేశించిన సమయంలో కచ్చితంగా అందుబాటులో ఉండాలని ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. శనివారం ఉదయం సూపర్వైజర్ అధికారులు, బిఎల్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ... ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024 కార్యక్రమంలో భాగంగా తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో జెండర్ రేషియో, ఈపీ రేషియో నిబంధనల ప్రకారం ఉండేలా చూడాలన్నారు. 18, 19 సంవత్సరాల వయస్సు వారికి అవగాహన కల్పించి కొత్త ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఫారం -7 విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని మరణించిన, వివాహమై వెళ్ళిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారిని గుర్తించి ఫారం-బి జారీ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన చేయడంతో పాటు, సంబంధిత దస్త్రాలను సంతకాలతో సహా సేకరించాలన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా అందే దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్రస్థాయి ఓటర్ల జాబితా పరిశీలకులు క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నారని... ఎలాంటి పొరబాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం అన్ని దరఖాస్తులు, వాటికి సంబంధించిన దస్త్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఏఎస్వో సౌందర్ రాజన్, సీఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

## డివైడర్ ను  ఢీకొన్న స్కూటర్ ఇద్దరి గాయాలు

చంద్రగిరి, మేజర్ న్యూస్:



సి.మల్లవరం-కుక్కలపల్లి 160 జాతీయ రహదారి చంద్రగిరి మండలం రాయలపురం వద్ద స్కూటర్ డివైడర్ ను ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలైన సంఘటన శనివారం జరిగింది. తిరుపతికి చెందిన లోకేష్, మోహన్ అనే యువకులు చంద్రగిరి పరిసరాలలో ఓ కంపెనీలో సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు. వీరు ఇరువురు విధులు నిమిత్తం తిరుపతి నుంచి చంద్రగిరి కి బైక్ పై వస్తుండగా ముందు వెళుతున్న టిప్పర్ ను అధిగమించబోయి డివైడర్ ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో లోకేష్,  మోహన్ కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ క్షతగాత్రులను చంద్రగిరి 108 సిబ్బంది చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. దీనిపై చంద్రగిరి పోలీసులు విచారిస్తున్నారు.

## ఘనంగా మేయర్ రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి చైల్డ్ హోం నందు బాలలకు పౌష్టిక ఆహారం కిట్ లను అందజేస్తున్న డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి

చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు నగరం లోని స్థానిక మునిసిపల్ కార్యాలయం ఆవరణలోను, చిత్తూరు పట్టణం లోని అనేక ప్రాంతాలలో ఆయన అనుచరులు, అభిమానుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ సమీపంలో ఉన్న శిశు విహార్ నందు గల బాల, బాలికలకు పౌష్టికాహారం, నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో  కార్పొరేటర్ మధు రెడ్డి, మురళి, అఖిల్, సాయి, అభిమానులు,అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా రాస్ క్రీడా పోటీలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



మానవ జీవితంలోని కాకుండా ఉద్యోగ నిర్వహణలో ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఎస్వీ యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మనాభం తెలిపారు. రాష్ట్రీయ సేవా సమితి మహిళా పొదుపు సంఘాల, ఉద్యోగులు నిర్వహించే క్రీడా పోటీలు సిబ్బందికి శనివారం యూనివర్సిటీ గ్రౌండ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్వీ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మనాభం విచ్చేసి మాట్లాడారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని యోగా ధ్యానం ద్వారా కూడా ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం రాస్ సిబ్బందికి పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునిరత్నం మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక క్రమశిక్షణ సభ్యులుగా అలవర్చుకోవడంలో గొప్ప కృషి చేస్తున్న రాస్ సేవ కార్యకర్త లకు ప్రతి సంవత్సరం ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు.  ముందుగా క్రీడాకారులు కబడ్డీ డాట్ బెల్ మ్యూజికల్ చైర్ వంటి క్రీడ పోటీలకు సుమారు 150 మంది సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా రాస్ మహిళలతో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాస్ జాయింట్ సెక్రెటరీ మమత, వైస్ ప్రిన్సిపాల్ శ్యామ్మోహన్, రాస్ డైరెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు పరిశీలనలో పాల్గొన్న టీడీపీ క్లస్టర్ ఇంఛార్జ్

**పుత్తూరు, మేజర్ న్యూస్ :**  డిసెంబర్ 2, 3వ తేదీలలో పోలింగ్ బూత్ ల నందు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు పరిశీలన కార్యక్రమంలో భాగంగా పుత్తూరు రూరల్ మండలం శిరుగురాజుపాళెం బూత్ నంబరు 32లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నమోదుకై ఫారం-6 నకు 2 అప్లికేషన్లు, మరణాలకు సంబంధించిన ఫారం-7 2అప్లికేషన్లు తీసుకోవడం జరిగిందని బీఎల్వో శశికళ తెలియజేశారు. ఇంకా నమోదుకై ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 32వ బూత్ ఇంఛార్జ్ చెరుకుల కరుణా యాదవ్, మాజీ ఎంపీటీసీ కోట గజపతి, మాజీ ఆయకట్టు ఛైర్మన్ కె.లోకనాథం తదితరులు పాల్గొన్నారు.



## అంకుర సంస్థల ఔత్సాహికుల శిక్షణ పూర్తి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్:**



ఆర్.కె.వి.వై రఫ్తార్ పథకం కింద ప్రాంతీయ పరిశోధన స్థానం తిరుపతిలో నెలకొల్పిన ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అగ్రి బిజినెస్ ఇంక్యుబేటర్ అంకుర సంస్థల ఔత్సాహికుల 6వ బ్యాచ్ రెండు నెలల శిక్షణ పూర్తి చేశారు. శనివారం జరిగిన ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ డైరీ విభాగం డీన్ డాక్టర్ జి సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు గృహిణులు, రైతులు, ఔత్సాహికులు పాల్గొన్న ఈ రెండు నెలల శిక్షణలో అంకుర సంస్థ రిజిస్ట్రేషన్ మొదలు వ్యాపార మెలకువలను, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్, ఫైనాన్స్ మేనేజ్మెంట్, మార్కెటింగ్ మేనేజ్మెంట్ మొదలగు అంశాలపై వివిధ నిష్ణాతులతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని డాక్టర్ సి రమణ తెలిపారు. ముఖ్య అతిథి డాక్టర్ జే సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహితులందరూ అవకాశాలు అందిపుచ్చుకొని సుస్థిరమైన అంకుర సంస్థలను ఏర్పాటు చేసి రైతు సమస్యలకు ఒకవైపు పరిష్కారం చూపిస్తూ మరోవైపు నిరుద్యోగులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తమ ఆలోచనలలో ఎంత విన్నూత్నత అవసరమో దానిని మార్కెటింగ్ చేసుకునే ఉపాయం కూడా అంతే అవసరమని ఆయన తెలిపారు.

అనంతరం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు కర్ణాటక ఒరిస్సా మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన శిక్షణ పూర్తి చేసిన ఔత్సాహికులకు ముఖ్య అతిథి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంక్యుబేటర్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ పి బాల హుస్సేన్ రెడ్డి, బిజినెస్ మేనేజర్, లక్ష్మీ తులసి, అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్ అశ్విక్ రమాదేవి పాల్గొన్నారు.

## విశ్వకల్యాణం కోసమే హిందూ ధర్మం : సమరసత సేవా ఫౌండేషన్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** కేవలం విశ్వ కళ్యాణం జరగాలంటే అది హిందూ ధర్మం ద్వారా మాత్రమే వీలవుతుందని శ్రీ జగన్మాత ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శివానంద గిరి స్వామీజీ వారు అన్నారు శనివారం సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెదురుకుప్పం మండల కేంద్రం శ్రీ నందీశ్వర స్వామి దేవాలయంలో జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాలు ఇతిహాసాలు పురాణాలు మనకు చక్కని జీవితాన్ని గడపడానికి  ప్రకృతిని ఆరాధించడానికి  అవకాశాన్నిచ్చాయన్నారు. శ్రీరాముడు శ్రీకృష్ణుడు పరిపూర్ణ అవతారాలు గా వర్ణిస్తూ సమాజ హితం కోసం మానవ కళ్యాణం కోసం హిందూ ధర్మం నిరంతరం కృషి చేస్తుందని అదేవిధంగా హిందువులంతా తమ ధర్మాన్ని ఆచరిస్తూ దేవాలయాలను కేవలం ధార్మిక కేంద్రాలు గానే కాక సేవా కేంద్రాలుగా కూడా సమాజానికి ఉపయోగపడతున్నాయన్నారు. అనంతరం ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ



భజన కార్యక్రమాలతో ఊరేగుతున్న సమరసత సేవా ఫౌండేషన్ పీఠాధిపతులు

ప్రతాప్ స్వామీజీ మాట్లాడుతూ సమాజం ధార్మికతను వదిలిపెట్టిన కారణంగా అనేక ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని అందరూ తమ తమ ధర్మాన్ని తాము పాటిస్తే సమాజం ఒక  అద్భుతమైనటువంటి పరంపరను కొనసాగించవచ్చని అన్నారు. చీకటిలో ఉన్న ప్రపంచాన్ని లితమ సోమా జ్యోతిర్గమయాలి అంటూ హిందూ ధర్మ వైభవం కారణంగా ప్రపంచానికి హిందూ ధర్మం వెలుగునందించింది. అలాంటి ధర్మాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి ప్రతి వ్యక్తి పై ఉందని అందుకోసం నడుము కట్టి హిందూ ధర్మ వ్యతిరేకుల్ని అడ్డుకోవాలన్నారు.  కార్యక్రమంలో  సేవ ఫౌండేషన్ విభాగ కన్వీనర్ పుల్లూరు కుమార్ స్వామి, జిల్లా కన్వీనర్ శ్రీరాములు రెడ్డి, మహిళా కన్వీనర్ జమునమ్మ, మండల కన్వీనర్ జయరామయ్య, దేవాలయాల ధర్మకర్తలు, పూజారులు,  పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### - నగరపర సంస్థ కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**  : వాతావరణ శాఖ అధికారులు తెలిపిన సమాచారంతో మూడు రోజుల పాటు తుఫాను నేపథ్యంలో కార్పొరేషన్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నగరంలో ఎక్కడ సమస్య రాకుండా చూసుకోవాలని, అత్యవసర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని నగరపర సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం కమిషనర్  అన్ని విభాగాల అధిపతులతో తూఫాన్ హెచ్చరికలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తుఫాను కారణంగా నగరంలోని ప్రజలు అప్రమత్తంగా వుండేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను హెచ్చరించడం, గుర్తించిన ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ 0877-2256766 కు ప్రజలు ఏ సమయంలోనైనా ఎలాంటి సహాయానికైన ఫోన్ చేయవచ్చని సచివాలయాల సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు.  నగరంలో ఎక్కడైనా కాలువలు పొంగినా, రహదారులపై చెట్లు కూలినా జేసిబీల సాయంతో తొలగించేందుకు సిబ్బంది సిద్దంగా వుండాలన్నారు. నగరంలోని నిరాశ్రయులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థులను సమీక్షిస్తూ ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బందికి సమాచారం ఇస్తూ పూర్తి స్థాయిలో పని చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణా, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆపిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, ఆర్వో కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, డిఈలు, మేనేజర్ చిట్టిబాబు, శానిటరి సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ హరిత



## కాణిపాకం వరసిద్ధునికి విరాళం..

**ఐరాల,(మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి గో సంరక్షణ ట్రస్టు కు విజయవాడకు చెందిన దుర్గ రామకృష్ణ అనేదాత శనివారం 1లక్ష 10వేల 100 రూపాయలు విరాళంగా అంద జేశారు. ఈ విరాళ దాతకు ఆలయ సంప్రదాయ ప్రకారం అలయ సూపర్ డెంట్ కోదండపాణి, స్వామివారి దర్శనం భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందశారు. ఈకార్యక్రమంలోటెంపుల్ ఇన్ స్పీక్టర్ పి.బాబు,ఐరాల తహిసీల్దార్ పి.సుశీల తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం గణనాధుని సేవలో
## కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

**ఐరాల, (మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ కె.వి అరవింద్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకు న్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఎ ఈఓ విద్యాసాగర్ రెడ్డి,ఆలయ సూపర్ డెంట్ వాసు, అర్చకులు,వేదపండితులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు.అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, తరువాత వారికి ఆలయ అశ్వరచ న మండపంలో వేదపండితుల చేత అశ్వరచన చేసిన అనంతరం ఆలయ ఛైర్మెన్ చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్ర పటాలు,శేషవస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్,చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తుఫాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- కంట్రోల్ రూమ్ నెంబర్: 9491077356**

**- జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్**



చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుఫానుగా మారుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులతో మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం తుఫాను గా మారుతున్న నేపథ్యంలో ఈ ప్రభావంతో జిల్లా లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా స్థాయి అధికారులు మొదలు మండల స్థాయి అధికారులు,గ్రామ స్థాయి వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356 అని తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని జలాశయాల వద్ద చెరువుల వద్ద నీటి నిల్వ సామర్థ్యం ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వాగులు వంకలు వద్ద ప్రజలు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## మిల్లెట్లతో సాంకేతిక విజ్ఞానం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** మహిళా మిల్లెట్ వ్యాపారవెత్తలను ప్రోత్సహించేందుకు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం చొరవ తీసుకుని వైఫై-సావిస్కార సహకారంతో ప్రొఫసర్ విజయలక్ష్మి, మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ దుర్గాభవానిచే "విమెన్ మిల్లెట్ ప్రెన్యూర్స్ అండ్ స్టూడెంట్స్ కోసం "వీడియో ఎడిటింగ్ స్కిల్స్ ఫర్ ఉమెన్ "ఒకరోజు శిక్షణను శనివారం నిర్వహించారు. వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ భారతి, రిజిస్టర్ ప్రొఫెసర్ రజినీ, ప్రొఫెసర్ శోభారాణి, డాక్టర్ జి శిరీష మిల్లెట్, వాటి ఉపయోగాలు పారిశ్రామికవేత్తలకు ఆరోగ్య ప్రయోజనాలు గురించి వివరించారు. మహిళా వ్యాపారవేత్తలకు వీడియో కంటెంట్ అనేది చాలా అవసరమన్నారు. వ్యాపారవేత్తలు, వారి వ్యాపారానికి సంబంధించిన వీడియో ను డెవలప్ చేసి వాళ్ళ వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడానికి తోడ్పడే విధంగా మహిళా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళల ఉనికి గణనీయంగా విస్తరించడం దేశ ఆర్థిక అభివృద్ధికి దారి చూపిస్తుందన్నారు.